పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (ఆం.ప్ర)

MISSION FOR ELIMINATION OF POVERTY IN MUNICIPAL AREAS

Department of Municipal Administration & Urban Development, GoAP

మిషన్ డైరెక్టర్,
మెప్మా, ఆంధ్రప్రదేశ్.

## సర్క్యులర్

**Rc No.2096-IB/D1** తేది: 24.08.2016.

**విషయం :** మెప్మా - స్వయం సహాయక సంఘ సభ్యురాళ్ళ సమాచార సేకరణ మరియు ఆన్ లైన్‌లో సమాచారాన్ని పొందుపరచుటకు అవసరమైన సూచనలు జారీచేయడం గురించి.

**సూచిక** :మిషన్ డైరెక్టర్, మెప్మా వారి ఆదేశాల మేరకు.

*****

పట్టణ పేదరిక నిర్మూలన కొరకు గత 10సంవత్సరాల నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నందు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ద్వారా 19 లక్షల నిరుపేద మరియు పేద మహిళను సంఘటిత పరచి 1,91,000 స్వయం సహాయక సంఘాలుగాను మరియు 6,905 స్లమ్ సమాఖ్యలుగాను 137 పట్టణ సమాఖ్యలుగా ఏర్పాటుచేయడం జరిగింది.

స్వయం సహాయక సంఘాలలో ఉన్న ప్రతి సభ్యురాలి యొక్క సమాచారమును సేకరించి ఆన్ లైన్‌లో పొందుపరచవల్సిందిగా మిషన్ డైరెక్టర్ గారు ఆదేశించడమైనది. ఈ సమాచార సేకరణలో ప్రాజెక్టులో పనిచేస్తున్న ప్రతి సిబ్బందికి ఈ క్రింది రాజీలేని సూత్రాలు వర్తిస్తాయి.

### సమాచార సేకరణ - ఉద్దేశ్యము:

గత 10 సంవత్సరాల నుంచి పట్టణ సంఘాలలో ఉన్న సభ్యుల యొక్క పూర్తి సమాచారము మెప్మాలో లేదు. అందుచేత సభ్యుల యొక్క పూర్తి సమాచారము మెప్మా వెబ్ సైట్ లో ఉంటే సభ్యులకు ఆర్థికాభివృద్ధిపై, సామాజికాభివృద్ధిపై మరియు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించుటకు వీలవుతుంది. అంతేగాక ఎలాంటి జీవనోపాధులను చేపడుతున్నారు అందులో వారికి

కావల్సిన శిక్షణలు పెట్టుబడి, మార్కెటింగ్ అవసరాలును గుర్తించి వాటిపై అవగాహన కల్పించవచ్చును. మెప్మా ప్రాజెక్ట్ ద్వారా అమలవుతున్న వివిధ పథకాలపై అవగాహన కల్పించుట మరియు వాటి అమలులో సంఘము, స్లమ్ సమాఖ్య, పట్టణ సమాఖ్య పాత్రలపై అవగాహన కల్పించవచ్చు.

## సంఘ సమాచారమును సేకరించుటకు అమలుచేయవల్సిన కార్యక్రమాలు:

### 1. స్లమ్ సమాఖ్య యొక్క రిసోర్స్ పర్సన్ (ఆర్.పి) యొక్క బాధ్యతలు:

- తన స్లమ్ సమాఖ్య పరిధిలో ఉన్న ప్రతి సంఘంలోని సభ్యుల సమాచారానికి సంబంధించిన పి.డి.ఎఫ్. లో ఉన్న సమాచారాన్ని ముద్రణ కాపీని తీసుకోవడం.
- అందులో ఉన్న సమాచారాన్ని ప్రతి సంఘ సభ్యుల వద్దకు తీసుకొని వెళ్ళి ఆ సమాచారమును సరి అయినదో లేదో చూసి ఆ సభ్యురాలుతో మాట్లాడి సరియైన సమాచారమును తీసుకుని ఆ సభ్యురాలు యొక్క ఆమోదం (సంతకమును) తీసుకొనవలెయును.
- తన పరిధిలో ఉన్న అన్ని సంఘాల సమాచారమును సేకరించి వాటిని తన కమ్యూనిటీ ఆర్గనైజర్ ద్వారా (సి.ఓ) సర్టిఫై చేయించుకొని ఆ సమాచారమును ఆ పట్టణానికి సంబంధించిన డేటా ఎంట్రీ ఆపరేటర్ ద్వారా ఆన్ లైన్‌లో పొందుపరచవలెను.
- తన పరిధిలో రీపేమెంట్ చేయక నిలిచిపోయి ఉన్న, తగాదాలతో నిలిచిపోయిన సంఘాల సమాచారము సి.ఓ కు తెలియజేయాలి.

### 2. కమ్యూనిటీ ఆర్గనైజర్ యొక్క బాధ్యతలు:

- సి.ఓ పరిధిలో ఉన్న ఆర్.పి. లందరికి ప్రతి సంఘంలోని సభ్యుల సమాచారానికి సంబంధించిన పి.డి.ఎఫ్. లో ఉన్న సమాచార కాపీలను ముద్రించి ఇవ్వడము.
- ప్రతి ఆర్.పి సరియైన సమాచారమును సేకరించే విధంగా వారికి శిక్షణ ఇవ్వడము మరియు వారికి అవసరమైన సహాయ సహకారములు అందించడము.
- తన పరిధిలో ఉన్న ఆర్.పి. లు సేకరించిన సమాచారమును సరిచేసి ఆన్ లైన్‌లో పొందుపరచే విధంగా చూసుకోవడం.

- తన పరిధిలో రీపేమెంట్ చేయక నిలిచిపోయి ఉన్న, తగాదాలతో నిలిచిపోయిన సంఘాల దగ్గరకు వెళ్ళి ఆ సంఘాలను తిరిగి పునరుద్దరణ చేసే కార్యక్రమం చేపట్టాలి. 31 అక్టోబర్ 2016 నాటికి ఆలాంటి సంఘాలను పునరుద్దరించాలి.
- తన సంఘాల, సమాఖ్యల సమాచారాన్ని సేకరించి, ఆన్ లైన్‌లో పొందుపరచిన తదుపరి పి.డి.యఫ్. కాపీలను టౌన్ మిషన్ కో ఆర్డినేటర్ కు అప్పుజెప్పుట.

**3. టౌన్ మిషన్ కో-ఆర్డినేటర్ / టి.పి.ఆర్.ఓ. బాధ్యతలుః**

- పట్టణంలో ఉన్న సంఘ/సభ్యుల సమాచారము సరైనదో లేదో తెలిసుకొని సమాచారాన్ని ముద్రించుటకు తగిన చర్యలు తీసుకోవాలి.
- సేకరించిన సమాచారాన్ని ఆన్ లైన్‌లో పొందుపరచుటకు డి.ఇ.ఓ సేవలను మాత్రమే వినియోగించవలెను.
- ప్రతి స్వయం సహాయక సంఘానికి చెందిన సమాచారమును డి.ఈ.ఓ. ఆన్ లైన్‌లో పొందుపరచవలెను. అలా ఆ పట్టణంలో ఉన్న అన్ని ఎస్.హెచ్.జి ల సమాచారమును 100 శాతం కరెక్టుగా ఆన్ లైన్‌లో నింపిన డి.ఈ.ఓ. లకు ఒక్కొక్క ఎస్.హెచ్.జి. కి రూ.1.50పై (ఒక రూపాయి యాభై పైసలు) నగదు ప్రోత్సాహకం ఇవ్వబడును.

  **ఉదాః** ఒక పట్టణంలో 1000 సంఘాల సమాచారమును ఆన్ లైన్‌లో నమోదుచేసిన వారికి రూ.1.50పై చొప్పున రూ.1500/- లను నగదు ప్రోత్సాహకం రూపంలో ఇవ్వబడును.

- పై విధంగా సంఘాల సమాచారమును నింపిన డి.ఈ.ఓ.కు నగదు రూపంలో ఇచ్చే ప్రోత్సాహకంను మెప్మా ప్రధాన కార్యాలయం నుండి విడుదల చేయబడును.
- అందునిమిత్తం డి.ఈ.ఓ. కు సంబంధించిన సమాచారమును అనగా బ్యాంకు ఖాతా, ఐ.ఎఫ్.ఎస్.సి కోడ్, ఫోన్ నెంబరు వివరాలను 31.08.2016 లోపల మెప్మా వెబ్ సైట్‌లో నమోదు చేసుకోవాలి.
- సంఘాలకు సంబంధించిన పి.డి.ఎఫ్. సమాచారమును డి.ఈ.ఓ. మెప్మా వెబ్ సైట్‌లో నుండి స్లమ్ సమాఖ్యలలోని సంఘ/సభ్యుల వారీగా సమాచారమును ముద్రించి స్లమ్ సమాఖ్య ఆర్.పి./సి.ఓ లకు 29.08.2016 లోపు ఇవ్వవలెను.

- ఆర్.పి / సి.ఓ / డి.ఈ.ఓ వారిగా యాక్షన్ ప్లాన్ తయారుచేసుకోవాలి. ఆ యాక్షన్ ప్లాన్ ప్రకారము సమాచారము సేకరించుటలో ఏదైనా యిబ్బందులు ఉన్న ఎడల వాటిని డి.ఎమ్.సి. ఐ.బి. ద్వారా అధిగమించవలెను.
- 100% సంఘాల, సమాఖ్యల సమాచార సేకరణ మరియు ఆన్ లైన్‌లో పొందుపరచుటకు పూర్తి బాధ్యత వహించవలెను.

**4. డి.యమ్.సి. ఐ.బి / పి.డి బాధ్యతలుః**

- జిల్లాలోని పట్టణాలలో ఉన్న సంఘాల/సభ్యుల సమాచారము సరైనదా లేదా చూసుకొనుట.
- సరైన సమాచారము రానిచో సమాచారమును హెడ్ ఆఫీసు వారికి తెలియజేయుట, సరైన సమాచారమును తెప్పించుకొనుట.
- పట్టణాల వారిగా యాక్షన్ ప్లాన్‌లు తయారుచేసుకొని జిల్లా యాక్షన్ ప్లాన్‌ను రాష్ట్ర కార్యాలయమునకు 31.08.2016 లోగా పంపించుట.
- పట్టణాలలో సమాచారాన్ని సేకరించే సమయంలో డి.పి.యమ్.యు లో ఉన్న సిబ్బందిని ఒక పట్టణానికి ఒకరిని నియమించి సరియైన సమాచారము వచ్చే విధంగా చూడడం.
- పట్టణాలలో ఆర్.పి. ల ద్వారా సేకరించే రోజు వారి సమాచారము అదే రోజు ఆన్ లైన్‌లో పొందుపరచే విధంగా ప్లాన్ తయారుచేసుకోవాలి.
- 25 సెప్టెంబర్ నాటికి ఈ సమాచార సేకరణ కార్యక్రమం 100% పూర్తయ్యే విధంగా చూడడం.

**5. స్వయం సహాయక సంఘాలు, స్లమ్ సమాఖ్యలు పట్టణ సమాఖ్యలకు మరియు కమ్యూనిటీ ఆర్గనైజర్ల మ్యాపింగ్ చేయుటః**

- స్లమ్, సంఘము, స్లమ్ సమాఖ్య, కమ్యూనిటీ ఆర్గనైజర్
- స్వయం సహాయక సంఘాలకు, స్లమ్ సమాఖ్య
- స్లమ్ సమాఖ్య, పట్టణ సమాఖ్య.

ప్రాజెక్ట్ డైరెక్టర్లు, మెప్మా, ప్రాజెక్ట్ ఆఫీసర్లు, విజయవాడ, డి.యమ్.సి.లు, టి.పి.ఆర్.ఓ./ టి.యమ్.సి.లు వారు పై సూచనలను తమ పరిధిలోని ప్రాజెక్టు సిబ్బందికి తెలియజేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించడమైనది.

మిషన్ డైరెక్టర్
మెప్మా, ఆంధ్రప్రదేశ్

నకలు

శ్రీయుత ప్రిన్సిపల్ సెక్రటరీ ఎమ్.ఎ.&యు.డి., ఆంధ్రప్రదేశ్ వారికి,

శ్రీయుత డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, ఆంధ్రప్రదేశ్ వారికి,

శ్రీయుత ఓ.ఎస్.డి. టు మున్సిపల్ మినిస్టర్ వారికి,

శ్రీయుత మున్సిపల్ కమీషనర్ల అందరికి,

పట్టణ మహిళా సమాఖ్యల అధ్యక్షులకు,

మెప్మా సిబ్బందికి.